మక్కజొన్న పంటల పరిశీలన

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 4: చిరుసంచి దశలో ఉన్న మక్కజొన్న పంటలను పలువురు శాస్త్రవేత్తలు పరిశీలించినట్లు ఏవో భూంరెడ్డి తెలిపారు. జిల్లా ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో గురువారం గొల్లపల్లిలో వంగల నర్సింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పరిశోధనా స్థానం కరీంనగర్ వారు రూపొందించిన కేఎన్ఎంహెచ్ 4191, హైదరాబాద్ వారు రూపొందించిన డీహెచ్ఎం 206, 182 హైబ్రిడ్ రకాలను శాస్త్రవేత్తలు పరిశీలించారు. వీటి పంటకాల పరిమిత తక్కువగా ఉండి, అధిక దిగుబడులు ఉన్నట్లు చెప్పారు. ఇక్కడ శాస్త్రవేత్తలు పీ మధుకర్‌రావు, శ్రావణి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కే మదన్ మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ కొమ్ము కృష్ణ, S/o రాజయ్య, R/o. రాజనగర్, మల్లారం గ్రామం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుమన్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలాలు దీని యొక్క ప్లాట్ నెంబరు 3, దీని యొక్క విస్తీర్ణం 150.00 చ.గజాలు, మరియు ప్లాట్ నెంబరు 4, దీని యొక్క విస్తీర్ణం 150.00 చ.గజాలు, మరియు ప్లాట్ నెంబరు 5, దీని యొక్క విస్తీర్ణం 112.50 చ.గజాలు, ఈ ఖాళీస్థలాల మొత్తం విస్తీర్ణం 412.50 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 374/A మరియు 400/A, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణవిషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 04-04-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియపరచటం ఏమనగా నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వేములవాడ శాఖ గారు. శ్రీ నేదూరి గంగజల, W/o మధు, R/o. ఆశిరెడ్డిపల్లి గ్రామం, చందుర్తి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా గారికి వ్యాపార నిమిత్తం ఋణ సదుపాయం కల్పించుచున్నారు. ఇట్టి విషయములో తన యొక్క స్వంత ఆస్తి అయిన ఖాళీస్థలం, దీని యొక్క ప్లాట్ నెంబరు 21, దీని యొక్క విస్తీర్ణం 150.00 చ.గజాలు, దీని యొక్క సర్వే నెంబరు 408A, వేములవాడ పట్టణం మరియు మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో గల దానిని నా క్లయింట్‌కు పై ఋణవిషయములో తనఖాగా పెట్టి పై ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు అప్పగించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ వ్యాజములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 దినముల లోగా తగు దస్తావేజులతో నా కార్యాలయమునకు వచ్చి సంప్రదించగలరు. లేనిచో ఎవరికి అభ్యంతరాలు లేవని ధృవీకరించబడును.

తేది: 04-04-2024 స్థలము: సిరిసిల్ల.
ఇట్లు: Sd/- సి.హెచ్. మహేశ్ గౌడ్
న్యాయవాది బి.ఎస్సి., ఎల్.ఎల్.బి.,
సిద్ధార్థనగర్, సిరిసిల్ల, జి॥ రాజన్న సిరిసిల్ల.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Wanted Agents, Associates Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పలుకరిస్తూ.. ఆశీర్వదిస్తూ..

- సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన
- పలు శుభకార్యాలకు హాజరు
- నూతన వధూవరులను ఆశీర్వదించిన రామన్న

వీర్నపల్లి: బంజేరులోని భక్తాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, పక్కన బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

సిరిసిల్ల టౌన్/వీర్నపల్లి, ఏప్రిల్ 4: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ గురువారం సిరిసిల్ల నియోజకవర్గంలో పర్యటించి పలు శుభకార్యాలకు హాజరయ్యారు. జిల్లా కేంద్రంతోపాటు వీర్నపల్లి మండలంలో పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా కేంద్రంలోని మార్గం ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ సీనియర్ నేత గడ్డం భూంరెడ్డి-పద్మ దంపతుల కూతురు వివాహ వేడుకకు హాజరయ్యారు. బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి సోదరుడు వెంకటేశం కొడుకు వివాహం ఇటీవల జరుగగా, స్థానిక పద్మనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా స్థానిక పాత బస్టాండ్‌లో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్‌కు చెందిన జ్యూస్ స్టాల్‌లో విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారితో కలిసి జ్యూస్ తాగారు. ఇక్కడ మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ, బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి ఉన్నారు.

వినోదన్న గెలిచాక మళ్లీ వస్త..

లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోదన్న గెలిచిన తర్వాత మరోసారి ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. గురువారం ఆయన వీర్నపల్లి మండలంలోని రంగంపేట శ్రీ సీతారామ ఆలయ విగ్రహ ప్రతిష్ఠమహోత్సవానికి, బంజేరులో శ్రీ భక్తాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవానికి హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువతీయువకులు, చిన్నారులతో సెల్ఫీలు దిగారు. ఎంపీ ఎన్నికల్లో వినోద్‌కుమార్‌కు మద్దతుగా గ్రామాల్లో ప్రచారం చేయాలన్నారు. తర్వాత సిద్దిపేటలో వీర్నపల్లి ఆర్‌బీఎస్ మాజీ కన్వీనర్ ఎడ్ల సాగర్ కుమారుడు ఉదయ్ వివాహ వేడుక, వీర్నపల్లిలో బీఆర్ఎస్ యూత్ నేత దాసారం సతీష్ రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఇక్కడ బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య, జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ఎంపీపీ మాలోత్ భూల, సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం , జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, ఉపసర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయిని రవి, ఎంపీటీసీ మల్లారపు అరుణ్ ఉన్నారు.

గంభీరావుపేట, ఏప్రిల్4: మండల కేంద్రంలోని మసీదులో ఏర్పాటు చేసి ఇఫ్తార్‌కు మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరయ్యారు. ఇక్కడ నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గొరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, జడ్పీకోఆప్షన్ అహ్మద్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, దయాకర్‌రావు, రాజారాం, మహబూబ్‌అలీ, వహీద్, ఖాన్‌సాబ్, కుతుబ్, గంధ్యాడపు రాజు, శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మ్యాన రవి సోదరుడు వెంకటేశం కొడుకు కోడలును ఆశీర్వదిస్తున్న కేటీఆర్

వీర్నపల్లి: ఆర్‌బీఎస్ మండల మాజీ కన్వీనర్ ఎడ్ల సాగర్ కుమారుడు ఉదయ్ వివాహ వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల టౌన్: జిల్లా కేంద్రంలోని పద్మనగర్‌లో వృద్ధురాలిని ఆపాయ్యంగా పలుకరిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

'ప్రతిమ ఫౌండేషన్' సేవలు భేష్

- బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్
- పెద్దలింగాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం ప్రారంభం

వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్

ఇల్లంతకుంట, ఏప్రిల్4: గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్యసేవలు బాగున్నాయని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ కొనియాడారు. పెద్దలింగాపూర్‌లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడం, గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించడం సంతోషకరమన్నారు. డాక్టర్ బోయినపల్లి మాధవి సహకారంతో రోగులకు రొమ్ముక్యాన్సర్‌తో పాటు వివిధ రకాల క్యాన్సర్లను గుర్తించడానికి సూచనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. శిబిరంలో 633 మందికి వైద్య పరీక్షలు చేయగా అందులో 192 మందికి పలు పరీక్షలు చేశామని, 53మందిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రతిమ ఫౌండేషన్‌కు రేఫర్ చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు దరువు ఎల్లయ్య, గడ్డం నాగరాజు, మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, నాయకులు గొడిసెల జితేందర్‌గౌడ్, మీస రగండ్ల అనిల్, శ్రీకాంత్‌రెడ్డి, భిక్షపతి, శ్రీనివాస్, భాగయ్య, రాజశేఖర్ పాల్గొన్నారు.

పాదయాత్రను ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్

కాంగ్రెస్‌తోనే వస్త్ర పరిశ్రమ సంక్షోభం

- తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్4 (నమస్తే తెలంగాణ): సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని తెలంగాణ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేశ్ మండిపడ్డారు. ఈ నెల 6న నిర్వహించ తలపెట్టిన నేతన్న గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలో పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బతుకమ్మ చీరల ఆర్డర్లు, పెండింగ్ బకాయిలు ₹290 కోట్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నలపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు. వస్త్ర పరిశ్రమ సంక్షోభంతో మూడు నెలలుగా ఉపాధి కోల్పోయి వందలాది మంది నేత కార్మికులు రోడ్డునపడి అన్నమో రామచంద్రా అంటూ.. ఆర్థిస్తున్నా ప్రభుత్వానికి కనికరంలేకుండా పోయిందని మండిపడ్డారు. కార్మికుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నదని ధ్వజమెత్తారు. నేతన్నలకు 360రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నేతన్నల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్ని కొనసాగించాలని కోరారు. ఈ నెల 6న సిరిసిల్ల ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించే నేతన్న గర్జన సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అధికారుల నుంచి మొదలుకుని ముఖ్యమంత్రి వరకు సమస్య తీవ్రతపై వినతిపత్రాలు అందజేశామని వెల్లడించారు. అయినా సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నేతన్న గర్జన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, వ్యాపారస్తులు, మేధావులు నేతన్నలకు మద్దతు తెలిపాలని కోరారు. పాదయాత్రలో రాష్ట్ర అధ్యక్షుడు మూషం రమేశ్, జేఏసీ నాయకులు యెల్దండి దేవదాస్, కోడం రమణ, మండల సత్యం, తాటిపాముల దామోదర్, మోర అజయ్, యెల్దండి శంకర్, సిరిమల్ల సత్యం, సిరిసిల్ల రవి, కుమ్మరి కుంట కిషన్, ఉడత రవి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

వేములవాడ రూరల్, ఏప్రిల్4: విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్‌మహాజన్ హెచ్చరించారు. వేములవాడ రూరల్ పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతోపాటు పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పోలీస్‌స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వర్తించాలన్నారు. విధులో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది 24గంటల పాటు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. లోక్‌సభ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని నేరస్తులు, రౌడీ షీటర్ల వివరాలు, స్టేషన్ పరిధిలో సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ నాగేంద్రాచారి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మారుతి ఉన్నారు.

చదువుకుని గొప్పోడయితడనుకుంటే..

- చెరువులో మునిగి బాలుడి మృతి
- అల్మాస్‌పూర్‌లో ఘటన

హరికృష్ణ(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 4: చదువుకుని గొప్పోడయితడని ఎన్నో కలలు కని కష్టపడి చదివించిన కొడుకు చెరువులో మునిగి విగతజీవిగా మారడం తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ఎస్ఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వీర్నపల్లి మండలం కంచర్లకు చెందిన గొల్లెం లక్ష్మి-వెంకటి దంపతుల చిన్న కొడు కు హరికృష్ణ(14) ఇటీవలే పదోతరగతి పరీక్షలు రాశాడు. అయితే పై చదువుల కోసం గురువారం వీర్నపల్లిలో పలు ధ్రువీకరణ పత్రాలకోసం దరఖాస్తు చేసుకొని ఇంటికి తిరిగివచ్చాడు. తన బంధువు కొమిరె రాకేశ్ అనే బాలుడితో కలిసి అల్మాస్‌పూర్ శివారులోని రంగం చెరువును ఆనుకుని ఉన్న తమ పొలం వద్దకు వెళ్లారు. ఈ క్రమంలో హరికృష్ణ పొలానికి నీళ్లు పెట్టేందుకు మోటర్ ఆన్‌చేశాడు. అనంతరం హరికృష్ణ ఈతకొట్టేందుకు చెరువులో దిగాడు. గతంలో చెరువులో గుంతలు తీయడం, లోతు ఎక్కువగా ఉండడంతో నీట మునిగాడు. కంగారుపడ్డ రాకేశ్ విషయాన్ని చుట్టుపక్కలవారికి చెప్పాడు. బంధువులు, స్థానికులు వచ్చి చెరువులో గాలించగా, హరికృష్ణ అప్పటికే మృతిచెందాడు. మృతదేహం లభ్యం కావడంతో తల్లి లక్ష్మి గుండెలవిసేలా రోదించింది. చెరువు పక్కనే పట్టాభూయజమాని గోవర్ధన్‌గౌడ్ చెరువులో గుంతలు తీయడం వల్లే తన కొడుకు మృతి చెందాడని బాలుడి తల్లి ఫిర్యాదు చేయగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లిదండ్రులను పోషించే బాధ్యత పిల్లలదే

తెలంగాణ చౌక్, ఏప్రిల్ 4: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పోషించే బాధ్యత వారి పిల్లలదేనని సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనపాల శంకరయ్య స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో సీనియర్ సిటిజన్స్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా, ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం సభ్యులు చేపూరి బుచ్చయ్యను సన్మానించారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు శ్రీరాద మైసయ్య, ఎనుగుల ఎల్లయ్య, దొంత దేవదాస్, కోడం నారాయణ, కొక్కుల రాజేశం ఉన్నారు.

జల్సాల కోసం బైక్ చోరీలు

ముస్తాబాద్, ఏప్రిల్ 4: జల్సాల కోసం బైక్‌ల చోరీకి పాల్పడుతున్న ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా చిన్నకొడూర్ మండలం జక్కపూర్‌కు చెందిన మంతూరి మహేశ్ జల్సాలకు అలవాటుపడి బైక్ చోరీలకు పాల్పడుతున్నాడు. పక్కా సమాచారంతో ముస్తాబాద్‌లో మహేశ్ వద్ద మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నామని, అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వన్యప్రాణుల రక్షణకు చర్యలు

వీర్నపల్లి, ఏప్రిల్ 4: వన్యప్రాణుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని ఎఫ్ఎస్‌వోలు రంజిత్‌కుమార్, పద్మలత పేర్కొన్నారు. కంచర్ల, మద్దిమల్ల, రంగంపేట, వీర్నపల్లి అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తొట్టెలలో ట్యాంకర్లతో నీటిని నింపారు. వేసవిలో అటవీ జంతువుల దాహార్తి తీర్చడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

చెక్‌డ్యాం పనులు పూర్తిచేయాలి

వేములవాడ రూరల్, ఏప్రిల్4: బొల్లారం శివారులోని మూలవాగుపై చెక్‌డ్యాం పనులను త్వరగా పూర్తి చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన మూలవాగు వద్ద పనులను పరిశీలించారు. ఇక్కడ ఇరిగేషన్ ఈఈ అమరేందర్‌రెడ్డి, డీఈ శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలి

- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్
- తాగునీటి సరఫరాపై అధికారులతో సమీక్ష

కలెక్టరేట్: సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వీ కర్ణన్

కలెక్టరేట్, ఏప్రిల్4: వేసవిలో తాగునీటికి ఇబ్బందుల్లేకుండా చూడాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేకాధికారి, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ సంచాలకుడు ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరెట్‌లోని సమావేశ మందిరంలో గురువారం ఆయన వేసవిలో తాగునీటి సరఫరాపై మిషన్ భగీరథ, మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, వేసవిలో తాగునీటి సరఫరాను సక్రమంగా నిర్వహించేందుకు జిల్లాలో మంచి వ్యవస్థ, కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. సంక్షోభ సమయంలోనే మన పనితీరు పరీక్షకు గురవుతుందని, అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ప్రస్తుతం మిడ్‌మానేర్‌లో 7.72టీఎంసీల నీరు ఉందని, తాగునీటి సరఫరా కోసం సమృద్ధిగా ఉపయోగించుకోవాలని సూచించారు. అసిస్టెంట్ ఇంజినీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారీగా 24గంటలు పని చేస్తూ గ్రామీణ ప్రాంతాలకు తాగునీరందించాలని కోరారు. కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, జిల్లాలో ఇంటింటికీ సమృద్ధిగా తాగునీరు సరఫరా చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద జిల్లాలో తాగునీటి సరఫరా సజావుగా నిర్వహించేందుకు 136 పనులకు ₹2.49కోట్లు మంజూరైనట్లు తెలిపారు. తాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు కలెక్టరేట్‌లో 24గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, తాగునీటి సరఫరాపై ఫిర్యాదులుంటే నంబర్ (9398 684240) ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం అగ్రహారంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించి మోటర్ల పనితీరును పరిశీలించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పీ గౌతమి, ఎన్ ఖీమ్యా నాయక్, జడ్పీసీఈవో ఉమారాణి, డీపీవో వీరబుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈలు జానకి, విజయ్, భూగర్భజల శాఖ అధికారి నర్సింహులు, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, టౌన్, కంట్రీ ప్లానింగ్ అధికారి అన్సారీ, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలేకుండా చూసుకోవాలి

బోయినపల్లి, ఏప్రిల్ 4: వేసవిలో తాగునీటి సమస్యలేకుండా చూడాలని ఎంపీపీ వేణుగోపాల్ అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిషత్‌లో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. వేసవిలో తాగునీటి కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఇక్కడ ఎంపీడీవో జయశీల, తహసీల్దార్ పుష్పలత, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, తదితరులు ఉన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేశ్‌బాబు, నాయకులు

చందుర్తి: అనిల్‌రావు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

బాధిత కుటుంబాలకు పరామర్శ

వేములవాడ, ఏప్రిల్4: జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు ఇటీవల పితృవియోగం జరుగగా, గురువారం వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌బాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపా రు. ఆయన వెంట మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జగిత్యాల జడ్పీ చైర్పర్సన్ వసంత, వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, కథలాపూర్ జడ్పీటీసీ భూమయ్య, దేవేందర్ రెడ్డి, గంగాధర్, నాగేశ్వర్‌రావు ఉన్నారు.

చల్మెడ పరామర్శ

చందుర్తి, ఏప్రిల్ 4: బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మూడపల్లి మాజీ సర్పంచ్ జువ్వాడి అనిల్‌రావు తల్లి అంజలీదేవి ఇటీవల మృతిచెందగా, గురువారం బాధిత కుటుంబ సభ్యులను వేములవాడ నియోజవకర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిషన్‌రావు, ఎంపీటీసీ రమేశ్‌రావు, మాజీ సర్పంచులు చిలుక అంజిబాబు, మరాఠి మల్లిక్, నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, చిలువేరి రవి ఉన్నారు.

టీ కేఫ్‌లో సరదాగా మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని

రుద్రంగి, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని టీ